350)లలిత/ధర్మవతి

ప॥ ఎట్టుసేయగలవాడనో యిక నీచేతిది నావునికి।నెట్టన నీదాసుడనైతిని నీచిత్తం బికను॥

చ॥ సారెకు గొలువుసేతు చనవులు నీ విత్తువోయనుచు।
నేరకున్నా బొడుదును నీవు మెత్తువనుచు।
వోరిచి వుపవాసములుండుదు నొగి దయదలతువోయనుచు।
చేరి వాకిలిగాచుకుండుదు చిత్తమురావలెననుచు॥

చ॥ కమ్మటి నిచ్చకములు నెరపుదు కైవసముగావలెననుచు।

*******************************************************************************************************



*******************************************************************************************************

వుమ్మడి నీగుణాలు వొగడుదు వూరక మొగమోడుదువనుచు।
నెమ్మది మొక్కులు నే మొక్కుదు నేరములెంచక కాతువని।
నమ్మి నిన్ను నే బూజింతు నను నీ వీడేరింతువని॥

చ॥ ఆసతో నిను భావించు అన్నిట నన్నేలుదువనుచు।
వేసరక నీమంత్రము నుడుగుదు వేగమే వరమొసుగుదువనుచు।
రాసికి నెక్కగ శ్రీవేంకటేశా రక్షించితి విప్పుడు నన్ను।
వాసితోడ నే నిన్ను దగులుదును వదలక నాపాల గలవనుచు॥